# క్రైస్తవం

# ఇంత అమానుషమా?



రచన :
**శామ్ హారిస్**

తెలుగు :
**నరిసెట్టి ఇన్నయ్య**

## పాఠకులకో మాట

*'నమ్మకానికి అంతం' (ఎండ్ ఆఫ్ ఫెయిత్)* అనే శీర్షికన నా తొలి పుస్తకం రచించినప్పటి నుండి దేవుణ్ణి నమ్మకపోవడంలో నేను తప్పు చేస్తున్నానని వేలాది మంది నాకు ఉత్తరాలు రాశారు. ఇందులో చాలా వ్యతిరేకమైనవి క్రైస్తవుల నుండి వచ్చాయి. ఇది విడ్డూరమైనది. ఇతరుల కంటే తమ మతం ప్రేమను, క్షమాపణను చాలా బాగా ఆచరణలోకి పెడుతుందని ఊహిస్తారు. క్రీస్తు ప్రేమ వలన మారిపోయామని చెప్పేవారు, విమర్శలు సహించలేక చాలా ఘాటుగా హత్యచేసేటంత కసిగా ఉంటున్నారు. ఇది మానవ స్వభావం అనుకోవచ్చు. కానీ అలాంటి ద్వేషం బైబిల్ నుండి రాబట్టడం స్పష్టంగా ఉంది. ఇదెలా తెలుసు ? నాకు ఉత్తరాలు రాసేవారు బైబిల్‌లో అనేక సూత్రాలను ఉదహరిస్తూ ఉంటారు.

ఈ పుస్తకం అన్ని మతాల వారిని ఉద్దేశించి ఉంది. కాని క్రైస్తవులకు *బహిరంగ లేఖగా* దీనిని బయటపెడుతున్నాను. క్రైస్తవులు తమ మత విశ్వాసాలను సమర్ధిస్తూ వాదించే తీరును దృష్టిలో పెట్టుకుని రాశాను. మన సమాజంలో సెక్యులరిస్టులు మతాన్ని ప్రభుత్వాలకు దూరంగా ఉంచాలని

కోరుతున్నారు. వారిని సమర్థిస్తూ ఈ రచన చేశాను. క్రైస్తవులు ఇందుకు వ్యతిరేకంగా తమ హక్కులకు పోరాడుతున్నారు. ఈ పుస్తకంలో క్రైస్తవం అని ఉద్దేశించింది పరిమిత దృక్కోణంలోనే. క్రైస్తవులు బైబుల్‌ను దైవ ప్రేరణ విధంగా భావిస్తారు. జీసస్ క్రైస్ట్‌కు దివ్యత్వం ఉన్నట్లుగా నమ్మినవారే మరణానంతరం ముక్తి పొందుతారని అంటారు. అమెరికా జనాభాలో చేసిన వైజ్ఞానిక సర్వేలను బట్టి సగం మంది ఇలాంటి నమ్మకాలు వెల్లడిస్తున్నారు. క్రైస్తవ శాఖలో ఈ నమ్మకాలు వివిధ రీతులుగా ఉన్నాయి. కాథలిక్కులు, ప్రొటస్టెంట్‌లు, ఎవాంజలిస్టులు, బాప్టిస్టులు, పెంటెకోస్టులు, జెహోవా విట్‌నెస్‌లు తదితర మితవాద శాఖలు ఈ వాదనలో ఉన్నారు. మితవాద క్రైస్తవులు జాతీయ రంగంలో – కోర్టులలోను, స్కూళ్ళలోనూ, ప్రభుత్వ శాఖలలోను చాలా ప్రభావాన్ని చూపుతున్నారు.

*క్రైస్తవ దేశానికి బహిరంగ ఉత్తరం* రాయడంలో క్రైస్తవులు నైతిక నటనలకు వారు కట్టుబడి ఉన్నామనుకునే తీరు తెన్నులు పటాపంచలు చేయదలచాను. ఉదారవాద, మితవాద క్రైస్తవులు నేను చెప్పే క్రైస్తవంలోకి రామని అంటారు. కాని 150 మిలియన్ల తోటి క్రైస్తవులను వారు దృష్టిలో పెట్టుకోవాలి. ఈ మితవాద, ఉదారవాద క్రైస్తవులు నా వలె ఇతర క్రైస్తవులు తమ హక్కుగా నిర్ధారించే విషయాల పట్ల కలవరం చెందుతున్నారు. తమ మత విశ్వాసాల పట్ల వారు కోరే హక్కులు ఆధారంగా ఇతర మతాల

## లేఖ ఆరంభం

బైబుల్ దైవ వాణిగా మీరు నమ్ముతున్నారు. జీసస్‌ను దేవుని కుమారుడుగా విశ్వసిస్తున్నారు. జీసస్‌లో నమ్మకం ఉంచిన వారికే మరణానంతరం ముక్తి ఉందంటున్నారు. క్రైస్తవుడుగా ఇవన్నీ నిజమని నమ్ముతున్నారు. అంతేగాని వాటి వల్ల మీకు బాగా ఉందని అనిపించడం ప్రధానం కాదు. ఈ నమ్మకం వలన వచ్చే సమస్యలు చూపే ముందు మీరు నేను అంగీకరించే విషయాలు కొన్ని ఉన్నాయి. మనలో ఎవరో ఒకరు చెప్పింది సరయినది కావాలి మరొకరిది తప్పు కావాలి. ఇక్కడ బైబుల్ దైవ వాక్యం కావాలి. లేదా దైవ వాక్యం కాదు అనేది సరయిన నిర్ణయం కావాలి. జీసస్ మానవుడికి ఒకే ఒక సరయిన ముక్తి మార్గాన్ని చూపారు. (యోహాను 14:6) లేదా అతడు చెప్పినది సరయిన మార్గం కాదనుకోవాలి. సరయిన

క్రైస్తవుడు మిగిలిన అన్ని మత విశ్వాసాలలో తప్పుఅనుకోవాలి. వారి దృష్ట్యా అది మంచిదే. క్రైస్తవం మనకి సరయినదయితే నావంటి నమ్మకం లేనివారు నరకంలో యమ యాతనలు పడటానికి సంసిద్ధులు కావాలి. నేను నా సన్నిహితులకు నచ్చచెప్పి దైవ భావాన్ని తృణీకరించమంటాను. అలాంటి వారంతా శాశ్వత నరకంలో కాలుతూ ఉండాల్సిందే. (మత్తయి 25:41). క్రైస్తవ మూల సిద్ధాంతం సరయినదయితే నా జీవితాన్ని పరమ ఛండాలంగా గడిపానన్నమాట. అరమరికలు లేకుండా ఇందుకు నేనంగీకరించాలి. క్రైస్తవాన్ని బహిరంగంగా నిరంతరం నిరాకరించిన నాకు ఎలాంటి చీకు చింతా లేవు. క్రైస్తవునిగా ఉండడానికి నీకెలాంటి అసంబద్ధమైన నమ్మకాలున్నాయో నాకు తెలుసు.

కొందరు క్రైస్తవులు ఈ రెండు వాదనలతో అంగీకరించరు. ఇతర మత విశ్వాసాలు ముక్తికి తోడ్పడతాయని నమ్మే క్రైస్తవులున్నారు. క్రైస్తవులలో కొందరు నరకం అంటే భయపడనివారు, జీసస్ తిరిగి వస్తాడని నమ్మనివారు ఉన్నారు. అలాంటివారు మత పరంగా ఉదార వాదులు, మితవాదులు అని చెప్పుకుంటారు. వారి దృష్ట్యా నేను మీరు విశ్వాసం రావాలంటే ఏమిటో

## బైబుల్ వివేచన

మానవ మంచితనానికి తిరుగులేని ఆధారం క్రైస్తవమేనని నీవనుకుంటున్నావు. జీసస్ ప్రేమను దయను స్వార్థ రాహిత్యాన్ని చూపాడని నమ్ముతున్నావు. బైబుల్ ఇంత వరకు వచ్చిన గ్రంథాలలో అత్యుత్తమ మైనదని, కాల పరీక్షకు నిలచిందని, అది దైవ ప్రేరితమని నమ్ముతున్నావు. ఈ నమ్మకాలన్నీ తప్పుడువే.

నీతికి సంబంధించిన అంశాలు ఆనందానికి బాధలకు చెందినవే. అందుకనే మనకు శిలల పట్ల నైతిక బాధ్యత లేదు. పరోక్షంగానో ప్రత్యక్షంగానో ఇతరులకు నీతి అంశాలు అన్వయిస్తే మన చర్యల ద్వారా ప్రభావితం అయితే అప్పుడు నీతి సమస్య వస్తుంది. బైబుల్ నీతికి సంపూర్ణ మార్గదర్శకమని అనడం దిగ్భ్రమ కలిగిస్తుంది. ఆ పుస్తకంలో అంశాలు చదివిన తరువాత

అలా అనిపిస్తుంది. తల్లిదండ్రులకు దేవుడిచ్చిన సలహాలు సూటిగా ఉన్నాయి : పిల్లలు దారి తప్పితే బడిత పూజ చేయండి. (సామెతలు 13:24, 20:30, 23:13–14). సిగ్గు ఒగ్గు లేకుండా మాట్లాడితే చంపేయండి. (నిర్గమకాండం 21:15, లెవీయ కాండం 20:9, ద్వితీయోపదేశ కాండం 21:18–21, మార్క్ 7:9–13, మాథ్యూ 15:4–7) నమ్మనందుకు, వ్యభిచారానికి, స్వలింగ సంపర్కానికి, విశ్రాంతి రోజున పనిచేసినందుకు, విగ్రహారాధన చేసినందుకు, భూత వైద్యానికి తదితర ఊహాజనిత నేరాలకు రాళ్ళేసి కొట్టి చంపాలి. దేవుడికి కాలాతీత వివేచన ఎంత ఉందో ఒక ఉదాహరణ చూడండి.

> *'నీ సోదరుడు, నీ కుమారుడు, నీ కుమార్తె, నీ భార్య, నీ స్నేహితుడు రహస్యంగా వచ్చి ఇతర దేవుళ్ళను ఆరాధించడానికి రమ్మంటే లొంగిపోవద్దు, వినద్దు, వారిపట్ల దయ చూపవద్దు, వదిలిపెట్టద్దు. దాచిపెట్టద్దు : వారిని చంపేయండి, అలాంటి వారిని హతమార్చండి, రాళ్ళతో కొట్టి చంపండి, నీ దేవుని*

# అసత్య బోధనలు

ఈ విషయములను నీవు తప్పక బోధించుచు, హెచ్చరింపవలెను.

మన ప్రభువగు ఏసు క్రీస్తు యొక్క యథార్థములగు పలుకులను దైవభక్తికి అనుకూలమగు బోధనలను అంగీకరింపక వానికి విరుద్ధమగు సిద్ధాంతమును బోధించు ఏ వ్యక్తియైనను జ్ఞానశూన్యుడు, పొగరుబోతు, అట్టి వానికి వాగ్వివాదములయందును, వాగ్యుద్ధముల యందును అభిలాష మెండు. వీని మూలముగ అసూయలు కలహములు, దూషణలు, దుష్ట సందేహములు.

-- తిమోతి *6:1-4*

19వ శతాబ్దంలో బానిసత్వం పోవాలనేవారు సరిగానే ఆలోచించి నప్పటికీ మత రీత్యా వారి వాదన బలహీనంగా ఉన్నది. 1845లో రిచర్డ్ ఫుల్లర్ చెప్పినట్లు బైబుల్‌లోని పాత కొత్త నిబంధనలలో దేవుడు చూపిన మార్గాలు పాపాలు కావడానికి వీలులేదు. రిచర్డ్ ఈ విషయంలో గట్టి ఆధారాలతో ఉన్నారు. క్రైస్తవ మత శాస్త్రం బైబుల్‌లోని లోపాలను దిద్దగలిగిన స్థితిలో లేదు.

బానిసత్వం పోవాలనేవారు బైబుల్ నుండే ప్రేరణ పొందారని అనవచ్చు. ఆ మాట నిజమే. బైబుల్ నుండి నైతిక, ప్రేరణాత్మక విషయాలను సమర్ధించుకోవడానికి అక్కడక్కడ ఉదహరించిన విషయాలను చూపుతున్నారు. దీనినిబట్టి బైబుల్‌ను దైవ వాక్యంగా ఆమోదిస్తే కోట్లాది అమాయక స్త్రీ పురుషులను పిల్లలను బానిసత్వం వైపు దింపడం వారి దృష్టిలో తప్పుకాదు. బైబుల్ బానిసత్వానికి మించి చేసిన సమర్ధన అలాంటిది. కొంతమంది బానిసత్వం పోవాలనేవారు బైబుల్‌లో కొన్ని భాగాలను ఉదహరిస్తూ మిగిలిన భాగాలు తృణీకరిస్తే బైబుల్ మంచి నీతివంతమైన మార్గదర్శి కాబోదు. మానవుడు నైతిక సమస్యలు పరిష్కరించుకోవడానికి

## వాస్తవ నీతి

బైబుల్‌ను దైవ వాక్యంగా పరిగణిస్తే తప్ప విశ్వ వ్యాప్తమైన నీతిప్రమాణాలు ఉండడానికి వీలులేదంటారు. కాని నియమాలు ఇచ్చే దేవుడు లేకుండానే నిష్పాక్షికంగా నీతి విధానాలను ఆలోచించవచ్చు. బాహ్యమైన నీతి సూత్రాలు తెలుసుకోదగినవి ఉంటే ప్రపంచంలో సంతోషాన్ని పంచుకోవడానికి ఉత్తమ అధమ మార్గాలు వెలువడతాయి. మానవులను నిర్దేశించే మానసిక నియమాలు ఉంటే బాహ్య నీతికి తగిన ఆధారం కూడా లభిస్తుంది. మానవ నీతికి శాస్త్రీయ అవగాహనలో తుది అంశం అంటూ ఏదీ లేదు. చంపడం, చెరచడం, పొరుగువారిపట్ల అలాంటి ప్రవర్తన కూడదనడం సర్వ సాధారణంగా వస్తున్నదే. ప్రేమ సంతోషానికి దారితీస్తుందని ద్వేషం అలాంటి సంతోషం ఇవ్వదని స్పష్టంగా తెలుస్తున్నది.

సామాజిక సంబంధాలలో బాహ్య రీతులు ఈ విధంగా కనిపిస్తూనే ఉన్నాయి. ఎలాంటి పవిత్ర గ్రంథాలు ప్రస్తావించకుండానే హిట్లర్ తప్పు చేస్తున్నాడని నైతికంగా దోషి అని చెప్పవచ్చు.

ఇతరుల పట్ల ప్రేమ చూపటం సంతోషానికి దారితీరే అంశమైనా, మనము ప్రేమించిన వారిని పట్టించుకోవడంలో సుఖదుఖాలు స్పష్టంగా ఉంటాయి. సుఖాన్ని కోరుకోవడంలో త్యాగం, మనకి కావాలనుకునేవాటిని త్యజించడం కూడా కొన్ని సార్లు హేతుబద్ధంగానే కనిపిస్తుంది. అనేక సందర్భాలలో ఇతరుల కోసం త్యాగాలు చేసి మన సంక్షేమాన్ని కాపాడుకోవడం కూడా గొప్ప లక్షణంగానే ఉన్నది. ఇందులో తగిన ఆధారాలు లేకుండా అనుబంధాలు పెంచుకోలేము. బైబుల్‌లో జీసస్ చెప్పినదాన్ని బట్టి మానవ జీవితాన్ని మార్చగలిగేది ప్రేమ. అటువంటి క్రీస్తు ప్రవచనాలను స్వీకరించడానికి అతడు కన్యకు పుట్టాడని, మరోసారి భూమి మీదకు తిరిగి వస్తాడని నమ్మనక్కరలేదు.

# దేవుని కోసం మంచి చెయ్యడం

దేవుడి పేరుతో ప్రజలు చేసిన మంచి పనుల మాటేమిటి ? మానవుల బాధలు నివారించడానికి చాలామంది విశ్వాసపాత్రులు వీరోచిత త్యాగాలు చేసినమాట వాస్తవం. ఈ విధంగా ప్రవర్తించడానికి కారణమేమిటో తగిన సాక్ష్యాధారాలు లేకుండా నమ్మడం అవసరమా ? దయచూపడం అనేది మత మూర్ఖత్వంపై ఆధారపడి ఉంటే యుద్ధ భీభత్స ప్రాంతాలలో సెక్యులర్ డాక్టర్లు చేస్తున్న పనిని ఎలా అర్ధం చేసుకోవాలి. చాలా మంది డాక్టర్లు మానవ బాధలను నివృత్తి చేయడానికి దేవుని ఆలోచనలతో నిమిత్తం లేకుండానే కృషి చేస్తుంటారు. క్రైస్తవ మిషనరీలు బాధా నివృత్తికి పని

చేస్తున్నప్పటికీ వారు ప్రమాదకరమైన, చీలికలు తెచ్చిపెట్టే గాథల ప్రచారానికి పూనుకుంటున్నారు. అవసరాలున్న ప్రజల్ని మతం మార్పిడి చేయడానికి అభివృద్ధి చెందుతున్న దేశాలలో మిషనరీలు చాలా డబ్బు ఖర్చు పెడుతూ చాలా కాలాన్ని వృధా చేస్తున్నారు. వారు కుటుంబ నియంత్రణ గురించి, లైంగికంగా అంటుకుంటున్న వ్యాధుల గురించి, తప్పుడు సమాచారాన్ని కూడా ప్రచారం చేస్తున్నారు. సరైన సమాచారాన్ని దాచి పెడుతున్నారు. మిషనరీలు చిక్కుల నెదుర్కొంటూ గొప్ప పనులు చేస్తున్నా వారి మూర్ఖ విశ్వాసాలవల్ల అజ్ఞానం ప్రబలుతున్నది. ఇందుకు భిన్నంగా సెక్యులర్ సంస్థలు, సరిహద్దులు పాటించని డాక్టర్లు జీసస్ కన్యకు పుట్టాడంటూ కాలం వృధా చేయరు. ఆఫ్రికా ఎడారులలో 40 లక్షల ప్రజలు ఏటా ఎయిడ్స్ వ్యాధితో చనిపోతున్నారు. అయినా సరే కండోములు వాడటం పాపమని వారు చెబుతున్నారు. క్రైస్తవ మిషనరీలు పల్లె ప్రజలకు కండోములు గురించి ఎలాంటి సమాచారం లేని చోట అవి వాడితే పాపం అంటూ చెబుతుంటారు. సామూహికంగా జనాన్ని చంపే పవిత్ర కార్యం ఇది. (వాటికన్ కండోములను వ్యతిరేకిస్తున్నది. పెళ్ళయినవారి మధ్య హెచ్.ఐ.వి. వ్యాధి వ్యాపించకుండా కండోములు వాడటానికి కూడా ఒప్పుకోవడం లేదు. ఈ విధానాన్ని మళ్ళీ

# నాస్తికులు పాపాత్ములా ?

నీతికి మత విశ్వాసం ఒక్కటే ఆధారం అయితే, నమ్మేవారికంటే నాస్తికులు నీతిలో తక్కువ వారనమాట. వాస్తవానికి నీతి లేని వారన్నమాట. అవునా? అమెరికాలో నాస్తిక సంఘాలవారు నేరాలలో భాగం పంచుకుంటున్నారా ? సైన్స్ జాతీయ అకాడమీ సభ్యులలో 93 శాతం దేవుడనే భావాన్ని నిరాకరిస్తుండగా వారంతా అబద్ధాలాడుతూ మోసం చేస్తూ దొంగతనాలు చేస్తున్నారా ? సాధారణ జనాభాలా వీళ్ళంతా సత్ప్రవర్తన కలిగిన వారేనని గట్టిగా చెప్పవచ్చు. అయినా అమెరికాలో నాస్తికులను అల్ప సంఖ్యాకులుగా చిన్న చూపు చూస్తున్నారు. నాస్తికుడిగా ఉండటం దేశంలో పెద్ద పదవులకు పోటీ చేసే దానికి పెద్ద ఆటంకం అయిపోయింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Kraistavam+Inta+Amanusham a**

* * *